మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం


- గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలు ఏర్పాటు
- రైతులు ఆరుతడి పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలి
- విబి జిరాంజీలో జలసిరి పనులను పెద్ద ఎత్తున చేపట్టాలి
- గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



వేబెక్స్ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

గద్వాల నవంబరు 16, ప్రభాతవార్త: ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ఈనెల 19న ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. సోమవారం క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం విధివిధానాలు, అమలు, నమోదు ప్రక్రియ, బిబి జిరాంజీ పనులు, రబీ సాగు, చేయూత పెన్షన్లు,ఎస్ఐఆర్, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో వెబ్‌ఎక్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా, జీవిత బీమా భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందన్నారు. ఆదాయంతో సంబంధం లేకుండా తెల్ల రేషన్ కార్డు దారులతో పాటు ఇతర అన్ని కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులేనని, కుటుంబాలన్నింటినీ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పరిధిలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటివరకు అమలులో ఉన్న వివిధ బీమా పథకా లు కొన్ని వర్గాలకు, కొన్ని శాఖలకు మాత్రమే పరిమితమయ్యాయని, అందుకు భిన్నంగా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించేలా ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే ద్వారా సేకరించిన కుటుంబాల వివరాలు, పౌరసరఫరాల శాఖ వద్ద అందుబాటులో ఉన్న రేషన్ కార్డుల సమాచారాన్ని ఆధారంగా చేసుకొని నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. రేషన్ కార్డులు లేని కుటుంబాల వివరాలను కూడా సర్వే సమాచారం ఆధారంగా పరిశీలించి, పథకం పరిధిలోకి తీసుకురావాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్‌శాఖ, పట్టణప్రాంతాల్లో మున్సి పాలిటీల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాలు, వార్డులలో అవసరానికి అనుగుణంగా ప్రత్యేక నమోదు శిబిరాలను ఏర్పాటు చేసి, కుటుంబాలన్నీ తమ వివరాలను నిర్దేశిత ఫామ్‌లో సులభంగా నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. 1859 ఏళ్లలోపు వారందరూ ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. నమోదు కేంద్రాల వివరాలు, తేదీలు, సమయాలను ప్రజలకు ముందుగానే తెలియజేయాలని సూచించారు. బీమా పథకంలో నామినీల ఎంపికకు సంబంధించి కుటుంబాలకు పూర్తి స్వేచ్ఛ కల్పించాలన్నారు. బీమా మొత్తానికి ఒకరిని నామినీగా ఎంపిక చేసుకునే అవకాశం ఉండటంతో పాటుఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకొని తమకు నచ్చిన విధంగా బీమా మొత్తాన్ని పంపిణీ చేసుకునే అవకాశం కల్పించినట్లు వివరించారు.నవంబర్ 17, 18 తేదీల్లో గ్రామాలు, పట్టణాల్లో పథకం అమలుకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు ముందస్తుగా తెలియజేయాలన్నారు.మండలాల్లో ఎంపీడీవోలు క్యాంపుల నిర్వహణకు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని -మిగతా4లో..

కలెక్టర్ పేరుతో సైబర్ మోసం!



- నకిలీ వాట్సాప్ ఖాతాలతో డబ్బుల డిమాండ్
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- డబ్బులు పంపొద్దు : కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, నవంబరు 16 ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ పేరును అడ్డం పెట్టుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు తెగబడుతున్నారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి ఫొటోను వాట్సాప్ డీపీగా పెట్టుకుని, ఆయన పేరుతో ప్రజలకు సందేశాలు పంపిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా 98130 15576 నంబర్ నుంచి ఇలాంటి సందేశాలు వస్తున్నట్లు కలెక్టర్ దృష్టికి రావడంతో ప్రజలను అప్రమత్తం చేశారు.తన పేరుతో డబ్బులు కోరు తూ వస్తున్న సందేశాలు పూర్తిగా నకిలీవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇలాంటి సందేశాలను నమ్మి ఎవరూ డబ్బులు పంపవద్దని, మోసపోవద్దని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో సూచించారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించినట్లు వెల్లడించారు.వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వ అధికారులు,జిల్లా కలెక్టర్ ఫొటోలు, పేర్లు, హోదాలు కనిపించినంత మాత్రాన అవి నిజమైన ఖాతాలని భావించవద్దని సూచించారు. అధికారుల పేర్లను దుర్వినియోగం చేస్తూ ప్రజలను మోసం చేయడం తీవ్రమైన నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ లేదా ఇతర ప్రభుత్వ అధికారుల పేరుతో డబ్బులు అడిగే సందేశాలు వచ్చినా, ఫోన్ కాల్స్ చేసినా ముందుగా వాటి నిజానిజాలను నిర్ధారించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నకిలీ ఖాతాలు, అనుమానాస్పద సందేశాలు ఎదురైతే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.



జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి (ఫైల్)

బాలల సమస్యలు తెలుసుకునేందుకు

పిల్లల ప్రజావాణి

- ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి
- గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



ప్రజావాణిలో బాలల సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్

గద్వాల నవంబరు 16, ప్రభాతవార్త: బాలల సమస్యలు తెలుసుకునేందుకు ప్రత్యేకంగా నిర్వహించిన పిల్లల ప్రజావాణి దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో సాధారణ ప్రజావాణితో పాటు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని పిల్లల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల ప్రజావాణికి ప్రభుత్వ పాఠశాలలలో అదనపు తరగతి గదులు,ప్లే గ్రౌండ్లు, మరుగుదొడ్లు, ఉపాధ్యాయుల కొరత తదితర సమస్యలను పరిష్కరించాలని ఫిర్యాదులు అందాయన్నారు. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా ప్రజావాణికి వచ్చిన ఆర్జీల్లో ఇంకా73 పెండింగ్‌లో ఉన్నందున త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈవారం వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 40 ఫిర్యాదులను స్వీకరించినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ, ఈనెల 19న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించడంజరుగుతుందని, అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్క రించుకొని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కొత్తగా చేయూత పెన్షన్లకు అర్హులైన వారందరికీ మంజూరు పత్రాలను సంబంధిత ప్రజాప్రతినిధుల చేతులమీదుగా అందజేసే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అసరా లేని వారికి ప్రభుత్వం చేయూత

466 మందికి పింఛన్ల పత్రాలు అందించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



ఉప్పునుంతల,నవంబరు 16 ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి తక్కువ కాలంలోనే ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, సీనియర్ అధికార ప్రతినిధి, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు.మండల కేంద్రంలోని యశోద పంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన నూతన చేయూత పెన్షన్ దారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండలంలోని 27 గ్రామ పంచాయతీ పరిధిలోని 466 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పెన్షన్ల పంపిణీలో జాప్యం చేయడమే కాకుండా అనర్హులకుపెన్షన్లు మంజూరు చేసి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో పని చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే పార్టీల కతీతంగా నిస్వార్థం తో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు పరుస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, మహిళల కోసం ఆర్టీసీ బస్సులు అద్దెకివ్వడం,తెల్ల రేషన్ కార్డు,రైతులకు సబ్సిడీపై ఎరువులు,రుణమాఫీ,భరోసా పథకాలతో పాటు ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం లాంటి పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు,మహిళా సాధి కారతగా పనిచేస్తుందని పేర్కొన్నారు.ఎంపిడిఓ పని తీరుపట్ల అసహనం వ్యక్తంచేసిన ఎమ్మెల్యే...అసరా చేయూత పెన్షన్ దారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సోమవారం జరిగిన కార్యక్రమంలో మండల కేంద్రమైన ఉప్పునుంతలకు హాజరైన స్థానిక ఎంపిడిఓ వరుణ్ తేజ హాజరు కాకపోవడంతో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అయన పట్ల అసహనంవ్యక్తంచేశారు.తాను సమావేశానికి హాజరు అయిన స్థానిక అధికారులు హాజరు కాకపోవడంతో ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

" కురుమూర్తి వాసా గోవిందా..గోవిందా! "

వైభవంగా ఉద్దాలోత్సవం

- పాలమూరు తిరుపతిలో పండుగ వాతవారణం
- ఉద్దాల ఉత్సవానికి వేలాదిగా భక్తజనం
- శిగసత్తుల పూనకాలు.. భక్తుల గోవిందా నామస్మరణలు
- దాసంగాలతో స్వామికి నైవేద్యాలు
- అడుగడుగునా పోలీసుల నిఘా
- స్వామి ఉద్దాలకు ఎమ్మెల్యే జిఎంఆర్ పూజలు

4



స్వామివారి పాదుకులకు పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

గత పదేళ్లలో ఏం అభివృద్ధి చేశారు?

- బీఆర్ఎస్ నేతలకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సూటి ప్రశ్న
- ప్రజలకు ముఖం చూపలేక విమర్శలు చేస్తున్నారా?
- భూదందాలు చేసినవారే నాపై ఆరోపణలా?
- ప్రతి గ్రామానికి రూ.50 లక్షలు
- మిడ్జిల్‌లో త్వరలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు



పింఛన్ల ప్రొసీడింగ్స్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

మిడ్జిల్, నవంబరు 16 ప్రభాతవార్త: గత పదేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేకుండా ఇప్పుడు అభివృద్ధిపై ప్రశ్నలు సంధించడం బీఆర్ఎస్ నాయకుల రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు భూదందాలు,అక్రమాలకు పాల్పడి ఇప్పుడు తనను విమర్శించడం ఏమిటని ప్రశ్నించారు.సోమవారం మిడ్జిల్‌మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రతిపక్ష నేతలపై విరుచుకుపడ్డారు. ఎన్నికలు వస్తేనే బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు గుర్తుకొస్తారని, పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉన్నారా అని సవాల్ విసిరారు. గత మూడేళ్లుగా తన కార్యకర్తలు సొంతఖర్చులతోప్రజలకుసేవలందిస్తున్నారని తెలి పారు. సీఎం వచ్చి ఏం ఇచ్చారంటూ ప్రశ్నించే నాయకులకు ప్రతి గ్రామానికి రూ.50 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసిన విషయం తెలియదా అని నిలదీశారు. మిడ్జిల్ మండలంలో చెక్‌డ్యాంల నిర్మాణం, వస్పుల వాగుపై బ్రిడ్జిల నిర్మాణ పనులు చేపడుతున్నామని వివరించారు.పదేళ్లు మంత్రిగా, విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గానికి ఎన్ని సబ్‌స్టేషన్లు తీసుకొచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడు నియోజకవర్గాల్లో లేని నవోదయ పాఠశాలను జడ్చర్లకు తీసుకురావడంతో పాటు నవాబుపేటకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేయించామని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూతపెన్షన్లు అందేలా కృషి చేస్తానని, మిడ్జిల్‌లో త్వరలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విమర్శలు చేసే నాయకులకు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వాస్తవాలు చూపించేందుకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. తాను ముఖ్య మంత్రి వద్దకు వ్యక్తిగత పనుల కోసం,భూముల క్లియరెన్స్ కోసం వెళ్లనని,నియోజకవర్గ అభివృద్ధి కోసమే వెళ్తానని స్పష్టం చేశారు. భూకబ్జాలు, -మిగతా4లో..

పారదర్శకంగా ఆసరా పింఛన్లు



పింఛన్ల ప్రొసీడింగ్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది
- ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 16 ప్రభాతవార్త: పేదలు,దివ్యాంగులు, ఒంటరి మహిళలు, అసంఘటిత రంగ కార్మికులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి రాజకీయజోక్యం లేకుండా, పూర్తిపారదర్శకతతో ఆసరా పింఛన్లు మంజూరుచేసి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మాచన్‌పల్లి గ్రామంలోని ఏఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లు పంపిణీ చేశారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలో కొత్తగా అర్హత పొందిన లబ్ధిదారులకు పింఛన్లు అందించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఆధార్ వివరాలు, వయస్సు, దివ్యాంగులధ్రువీకరణ పత్రాలఆధారంగాఅర్హులను గుర్తించి పింఛన్లు మంజూరు చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది అర్హులకు పింఛన్లు అందించేం దుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పింఛన్ల పంపిణీతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందని, లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం కనిపిస్తోందని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో హామీలు ఇచ్చినా అనేక ప్రాంతాల్లో అమలు చేయలేకపోయిందని విమర్శిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు సొంతింటి కలను సాకారం చేస్తోందని చెప్పారు. మండలంలో సుమారు 800 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి నిర్మాణాలు చేపడుతున్నామని, అనేక ఇళ్లలో గృహ ప్రవేశాలు కూడా జరిగాయని వివరించారు. మండలంలో సుమారు 6 వేల రేషన్ కార్డులను కొత్తగా అందించామని, ప్రస్తుతం మండలంలో రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మార్కెట్‌లో సన్నబియ్యం ధరలు పెరిగిన నేపథ్యంలో పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఊరటనిస్తోందన్నారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు విద్యుత్ బిల్లుల భారం తగ్గుతోందని, ప్రతి నెలా గణనీయమైన మొత్తాన్ని ఆదా చేసుకునే అవకాశం లభిస్తోందని పేర్కొన్నారు.రైతులు నష్టపోకుండా, మహిళలు ఇబ్బందులు పడకుండా, పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అమలుకాని అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అమలు చేస్తోందని పేర్కొంటూ,ప్రజా సంక్షేమం,పేదలఅభ్యున్నతి, మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, మైత్రి యాదయ్య, మాచన్ పల్లి సర్పంచ్ మన్యం కొండ , పోతన్ పల్లి సర్పంచ్ మాధవ రెడ్డి, మండల సర్పం చుల సంఘం అధ్యక్షులు రాజు గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పసుల రాజు, నాయకులు శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లు అనిల్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, నాయకులు రాజేందర్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, ఎంపిడిఓ కరుణశ్రీ పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాం : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ, పేదల జీవితాల్లో వెలుగులు నింపుతామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదలు, మహిళలు, రైతులు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని స్పష్టం చేశారు. సోమవారం హన్వాడ మండలంలో నిర్వహించిన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాల పంపిణీ చేసి, మాట్లాడారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి మొత్తం 3,600 పెన్షన్లు మంజూరయ్యాయని యెన్నం తెలిపారు. హన్వాడ మండలానికి సుమారు 800పెన్షన్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన దరఖాస్తులను త్వరలో పరిశీలించి అర్హులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి ఆర్థికంగా ప్రయోజనం కలుగుతోందని ఆయన అన్నారు.ఇళ్ల కోసంఎదురు చూస్తున్నవారు ఆందోళన చెంద వద్దని, అర్హతల ఆధారంగా విడతలవారీగా ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో -మిగతా4లో..

నెలకు రూ.11 కోట్ల పింఛన్లు

- వనపర్తిలో 38 వేల మందికి చేయూత..
- కొత్తగా 1,447 మందికి మంజూరు
- నియోజకవర్గంలో 35 వేల కొత్త రేషన్ కార్డులు
- 5,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
- అభివృద్ధికి రూ.2,437 కోట్లు..
- సంక్షేమానికి రూ.11 వేల కోట్లు : ఎమ్మెల్యే మేఘారెడ్డి



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, షాట్ చైర్మన్

వనపర్తి ప్రతినిధి, నవంబరు 16, ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి నియోజకవర్గంలో ప్రస్తుతం 38 వేల మందికి ప్రతినెలా సుమారు రూ.11 కోట్ల పింఛన్ నగదును ప్రభుత్వం అందిస్తోందని వెల్లడించారు.సోమవారం వనపర్తి మండల పరిషత్ కార్యాలయఆవరణలో, మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొత్తగా చేయూత పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు పత్రాల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేనారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.వనపర్తి మండల పరిధిలో 642మందికి, మున్సిపాలిటీ పరిధిలో 805 మందికి కొత్తగా చేయూత పింఛన్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ నెల 19న లబ్ధిదారుల ఖాతాల్లో పింఛన్ నగదు జమ అవుతుందన్నారు.గతంలో వివిధ ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రజాప్రయోజన పథకాలను కొనసాగిస్తూనే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతు భరోసా ద్వారాఎకరాకు గతంలో కంటే అదనంగా రూ.2 వేలు అందిస్తున్నామని, రైతులకు రూ.2 లక్షల వరకు రుణ మాఫీ చేశామనివివరించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు వైద్యసేవలు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.నియోజకవర్గంలో ఇప్పటికే 5,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, అర్హులైన పేదలకు సొంత ఇళ్లు కల్పించి గుడిసెలు లేని వనపర్తిని నిర్మించడమే లక్ష్యమని మేఘారెడ్డి అన్నారు. నియోజకవర్గంలో 35 వేల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని, అర్హులైన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం అందిస్తున్నామని చెప్పారు.మహిళా సంఘాలకు రుణాలు,సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్ల ఏర్పాటుతో స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని తీసుకొచ్చి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టామని, విద్యారంగ అభి వృద్ధికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలనిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. రహదారులు, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ పనుల తో నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తున్నామన్నారు. ఇప్పటివరకు అభివృద్ధి పనులకు రూ.2,437 కోట్లు, సంక్షేమ -మిగతా4లో..

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- మహిళా సాధికారత, పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం : మంత్రి వాకిటి శ్రీహరి
- చేయూత పింఛన్ల పత్రాలు పంపిణీ చేసిన మంత్రి



లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసిన మంత్రి శ్రీహరి

మక్తల్ నవంబరు16, ప్రభాతవార్త: వామ్తుహిళా సాధికారత, పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. సోమవారం మక్తల్ పట్టణంలోని ద్వారక ఫంక్షన్ హాల్ లో మక్తల్ నియోజక వర్గానికి సంబంధించిన లబ్ధిదారులకు చేయూత పెన్షన్ల మంజూరీ పత్రాలపంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణ, మాగనూరు, మక్తల్,మక్తల్ మున్సిపాలిటీ,ఉట్కూరు,నర్వ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరైన లబ్ధిదారులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, ప్రజాప్రభుత్వం మహిళాసాధికారతకు, పేదలు,బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్‌సిలిండర్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలను మహిళల పేర్లతో అందించడం ద్వారా కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కంపౌండ్ నిర్మాణంలో నాణ్యత పాటించాలి

ప్రజావాణిలో అధికారులకు ఏఐవైఎఫ్ ఫిర్యాదు



ప్రజావాణి అధికారులకు ఏఐవైఎఫ్ ఫిర్యాదు

అమరచింత నవంబరు 16, ప్రభాతవార్త : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం చుట్టూ నూతనంగా ఏర్పాటు చేస్తున్న కాంపౌండ్ పనులలో నాణ్యత పాటించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ మాట్లాడుతూ, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం చుట్టుముట్టు నూతనంగా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ నాణ్యత పాటించడం లేదని కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు చేపడుతున్నారని ఆయన అన్నారు. కాంపౌండ్ వాల్ నిర్మాణానికి మూడు అడుగుల పునాది తీయాలని నిబంధన ఉన్న కాంట్రాక్టర్ ఒక్క అడుగు పునాది తీయలేదని ఆయన అన్నారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న పనులను నాణ్యత పాటించాలని ఆయన అధికారులను కోరారు. అధికారులు వెంటనే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం జరుగుతున్న కాంపౌండ్ వాల్ పనులను పరిశీలించాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, అంజి, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


పింఛన్ పత్రాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్

కోయిలకొండ నవంబరు16, ప్రభాతవార్త : బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోయిలకొండ మండలం బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన గ్రామానికి నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల పత్రాలను,స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్‌చిట్టెంపర్ణిక రెడ్డి సహకారంతో గ్రామంలో ఎన్నోఅభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,గ్రామాన్ని మరింత అభివృద్ధిచేసేందుకు కృషిచేస్తానన్నారు.ఈకార్యక్రమంలో గ్రామఉపసర్పంచ్ వెంకటయ్య,వార్డు సభ్యులు రామకృష్ణ, నర్సింలు, ప్రతాపరెడ్డి ,ఎల్లా గౌడ్ ,వడ్డే నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశ వేడుకలో ప్రముఖుల సందడి

నూతన గృహ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్

వనపర్తి, నవంబరు 16 ప్రభాతవార్త : వనపర్తి పట్టణంలోని రామ్‌నగర్ కాలనీలో నరసింహా చారి, భారతి దంపతుల కుమారుడు సందీప్ కుమార్ చారి నూతనంగా నిర్మించుకున్న ఇంటి గృహప్రవేశ వేడుక సందడిగా జరిగింది. సందీప్ కుమార్ చారి ఆహ్వానం మేరకు వనపర్తి జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార యూనియన్ డైరెక్టర్ జనుంపల్లి బీమపల్లి యాదవ్, వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ (వింటూ) ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన గృహాన్ని సందర్శించి గృహ యజమాని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ నూతన గృహ యజమానికి బహుమతిని అందజేసి అభినందించారు. జనుంపల్లి బీమపల్లి యాదవ్‌తో పాటు ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకుడు రాము కూడా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన గృహంలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులంతా ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

గ్రామాల అభివృద్ధి ఎమ్మెల్యేతోనే సాధ్యం

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రతి కుటుంబానికి భరోసా

వెల్దండ,నవంబరు 16 ప్రభాతవార్త :నియోజకవర్గ అభివృద్ధితోపాటు గ్రామాలు,తండాల అభివృద్ధి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నాయకత్వంతోనే సాధ్యమవుతోందని సర్పంచ్ మమత లక్ష్మణ స్వామి,నారాయణరెడ్డి యువసేన నాయకులు జర్పుల శ్రీనునాయక్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేస్తున్నారని తెలిపారు.ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇళ్లు, ఐమాక్స్ లైట్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులు చేపట్టడంతో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఈ నెలలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి ఎంతో భరోసా కల్పించనుందని వారు అన్నారు. కుటుంబ పెద్దకు ఏదైనా ఆపద ఎదురైనప్పుడు ఆ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేలా ఈ పథకం ఉపయోగపడుతుందని ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

వరుసగా మూడు ఇళ్లలో దొంగతనాలు


బీరువా పగులకొట్టి నగదు దోచుకెళ్లిన దొంగలు

వెల్దండ,నవంబరు 16 ప్రభాతవార్త : మండల కేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తులు వరుసగా మూడు ఇళ్లలో చోరీలకు పాల్పడిన ఘటన చోటు చేసుకుంది బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై యుగంధర్ రెడ్డి కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.వివరాలకు వెళితేగ్రామానికి చెందిన దార రాములు తన భార్యతో కలిసి సోమవారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో తాండ్ర గ్రామంలోని తన కుమార్తె ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లారు.ఇంటికి తాళం వేసి వెళ్లిన వారు మంగళవారం ఉదయం సుమారు 7 గంటలకు తిరిగి వచ్చారు. ఇంటి తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించిన రాములు వెంటనే ఇంటి లోపలికి వెళ్లి చూడగా,బీరువాను గుర్తుతెలియని వ్యక్తులు బలవంతంగా తెరిచి, అందులోని బట్టలు, ఇతర వస్తువులను చిందరవందరగా చేసి ఆరు బయట పడేసినట్లు గుర్తించారు. బీరువాలో ఉంచిన రూ.9,000 నగదు కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు నిర్ధారించుకున్నారు.అదే సమయంలో సమీపంలోని వెంకటయ్య ఇంట్లోనుంచి ఒక మొబైల్ ఫోన్, అలివేలు అనే మహిళ ఇంట్లో నుంచి రూ.1,500 నగదును కూడా గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.మూడు ఇళ్లలో చోరీలకు సంబంధించి బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వరుస చోరీలతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు...

నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే


పింఛన్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

నాగర్‌కర్నూల్ ప్రతినిధి,నవంబరు16 ప్రభాతవార్త :అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలఫలాలు అందించడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన చేయూత పింఛన్ల పథకంలో భాగంగా తిమ్మాజిపేట మండలం ఆవంచ గ్రామంలో సోమవారం గ్రామ పంచాయతీ భవనం వద్ద లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అర్హులైన ప్రతి ఒక్కరి కీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేదలు, వృద్ధులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు చేయూతనిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పింఛన్లు

వెల్దండ,నవంబరు16 ప్రభాతవార్త : మండలంలోని కంటోనీ పల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు సోమవారం నూతన ఆసరా పింఛన్లను గ్రామసర్పంచ్ మమతా లక్ష్మణస్వామి తన చేతుల మీదుగా వృద్ధులు,వితంతువులు,ఒంటరిమహిళలు,దివ్యాంగులు, గీత కార్మికులకు పింఛన్లను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రతి నెలా క్రమం తప్పకుండా ఆసరా పింఛన్లు అందిస్తోందన్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ లక్ష్యమన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలనలో, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృషితో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పింఛన్లు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫయాజ్, ఉపసర్పంచ్ శివ, సురేందర్, తిరుపతి గౌడ్, ప్రణీత్, కృష్ణయ్య, రమేష్, రుక్కమ్మ, సాలమ్మ, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు.. ఎమ్మెల్యే డా, చిక్కుడు వంశీకృష్ణ


అయ్య వారి పల్లి లో గ్రామ మహిళా సమాఖ్య భవనం ప్రారంభోత్సవం


పెనిమిళ్ళలో ఇందిరమ్మ ఇళ్లును ప్రారంభిస్తున్న లబ్ధి దారురాలు

ఉప్పునుంతల, నవంబరు 16 ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హయాంలో పేదల సొంతింటి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని టి పిసిసి ఉపాధ్యక్షుడు, సీనియర్ అధికార ప్రతినిధి, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు.సోమవారం మండలంలోని పెనిమె ళ్ళ, అయ్య వారి పల్లి గ్రామ సర్పంచులు మెడ సాని శ్రీలత విజేందర్ రెడ్డి, జిల్లెల జగత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ మహిళా సమాఖ్య భవనాలు ప్రారంభోత్సవం, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తో కలిసి గృహప్రవేశం చేసి దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ దశాబ్దాలుగా పేద ప్రజలు ఎదురుచూస్తున్న సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నల్లమల్ల ముద్దు బిడ్డ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంత ఇంటి కల నేరవేరుతోందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేద కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నిండాయని , సొంతింటి లో దీపావళి పండుగ సమయంలో దీపావళి పండగ జరుపుకున్న లబ్ధిదారులు ఎంతో సంతోషంగా పండుగ జరుపుకున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. గ్రామ పంచాయతీ కి మహిళా సమాఖ్య భవనం నిర్మాణం చేపట్టి మహిళా సాధికారత కోసం కృషి చేస్తుందని అన్నారు.ఇలాంటి అనేక కార్యక్రమాలు ప్రవేశ పెట్టి మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇంట్లో నిర్మించుకున్న లబ్ధిదారుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యే డా, చిక్కుడు వంశీకృష్ణ తో పాటు అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అడుపాల గోపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మెడ సాని శ్రీలత విజేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ కేతావత్ జైపాల్ నాయక్,మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు జక్కా చంద్రశేఖర్ రెడ్డి, మెడ సాని విజేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అల్లె సత్యనారాయణ, పంచాయతీ రాజ్ ఎఇ మహేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీలత,సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్య వారి పల్లిలో.... మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సోమవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తో పాటు అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అడుపాల గోపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జిల్లెల్ల జగత్ రెడ్డి,ఉప సర్పంచ్ బాలు నాయక్, నాయకులు కట్ట అనంతరెడ్డి, తిప్పర్తి నరసింహారెడ్డి లక్ష్మీనారాయణ, గ్రామ మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

జిల్లాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను

నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల నవంబర్ 16,ప్రభాతవార్త :చిన్న వయసులోనే వివాహాలు చేయడం వలన మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, బాల్యవివాహాల రహిత జిల్లాగా జోగులాంబ గద్వాలను ప్రకటించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఐడిఓసి సమావేశపు మందిరంలో సోమవారం బాల్య వివాహ ముక్తభారత్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్య, వైద్య, సంక్షేమ శాఖలు సమన్వయంతో బాల్యవివాహాలను నిర్మూలించేందుకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గట్టు, కేటీ దొడ్డి, మల్దకల్, ధరూర్ మండలాల్లో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నందున అక్కడ ప్రతి గ్రామంలో సర్పంచ్, ఇతర అధికారులను ఆహ్వానించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు గట్టు మండలంలో ప్రత్యేకంగా ఒక సమన్వయకర్తను కూడా నియమించామన్నారు. అన్ని విద్యాసంస్థల్లో, గ్రామాల్లో బాల్యవివాహాల నిర్మూలనపై వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈనెల 30న బాల్యవివాహాల నిర్మూలనకు జిల్లా వ్యాప్తంగా రథయాత్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కిశోర బాలికలు బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి.స్నేహ కమిటీల ద్వారా కిశోర బాలికలు బాల్య వివాహాల నిర్మూలనకు తమవంతుగా కృషి చేయాలన్నారు. ఎక్కడైనా సరే బాల్యవివాహాలు జరుగుతున్నట్లు ముందుగా సమాచారం ఆయా గ్రామస్తులకే తెలుస్తుందని, సామాజిక బాధ్యతగా ఆయా గ్రామాల ప్రజలు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తే చిన్నపిల్లల జీవితాలను కాపాడవచ్చన్నారు. పాఠశాలల యాజమాన్యాలు కూడా తమ వద్ద చదువుతున్న పిల్లలకు బాల్య వివాహాలు చేస్తున్నట్లు తెలిసిన వెంటనే అప్రమత్తమై నిర్మూలనకు సహకరించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహకులు బాల్యవివాహాల నిర్మూలనలో ప్రధాన పాత్ర పోషించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిడబ్ల్యూఓ సునంద, డీసీపీవో నరసింహ, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధి చిన్నమ్మ థామస్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై ప్రత్యేక ప్రజావాణి

బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థుల వినతి

వెంటనే స్పందించిన కలెక్టర్

గుజరాత్ ఏకతా దివస్ పర్యటన అనుభవాలు పంచుకున్న

విద్యార్థులు.. సాధారణ ప్రజావాణిలో 56 ఫిర్యాదులు


బాలల ప్రత్యేక ప్రజావాణిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

వనపర్తి,నవంబరు 16 ప్రభాతవార్త:విద్యార్థుల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవ తీసుకున్నారు.బాలలదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఐడీఓసీ సమావేశమందిరంలో సాధారణ ప్రజావాణితో పాటు బాలల ప్రత్యేక ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపట్టారు.చాకల్‌పల్లి విద్యార్థులు గోపాల్‌పేట పాఠశాలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం కల్పించాలని, లేదంటే విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వెంటనే ఆర్టీసీ డిపో మేనేజర్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బుద్దారం గురుకుల సంక్షేమ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నప్పటికీ కోతుల బెడద తీవ్రంగా ఉందని విద్యార్థులు తెలిపారు. కోతుల నుంచి రక్షణ కల్పించేందుకు పాఠశాల చుట్టూ సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు.గుజరాత్‌లో అక్టోబర్ 31న నిర్వహించిన ఏకతా దివస్ కార్యక్రమానికి వనపర్తి జిల్లా నుంచి ఐదుగురు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు హాజరయ్యేలా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ పర్యటనకు వెళ్లివచ్చిన సోలిపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రణధీర్, లోకేశ్ కలెక్టర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గుజరాత్ పర్యటనలో తమకు ఎదురైన అనుభవాలను వివరించారు. తల్లిదండ్రుల అనుబంధాన్ని ప్రతిబింబించేలా విద్యార్థులు స్వయంగా రూపొందించిన చిత్రాలను కలెక్టర్‌కు బహూకరించారు.సాధారణ ప్రజావాణిలో 56 ఫిర్యాదులు, ఆర్డీఓ ప్రజావాణిలో రెండు ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి అందే ఫిర్యాదులకు సంబంధిత శాఖల అధికారులు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.కార్యక్రమంలో డీఆర్వో రామ్‌రెడ్డి, జెడ్పీ సీఈఓ యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

సగరులను బీసీఎలోకి మార్చాలి

సగర సంఘం జిల్లా అధ్యక్షుడు

ప్రనిల్ చందర్ , కలెక్టరేట్ ఎదుట నిరసన


కలెక్టరేట్ ముందు నిరసన తెలుపుతున్న సగర సంఘం నాయకులు

మహబూబ్‌నగర్,నవంబరు 16, ప్రభాతవార్త :ఆర్థికంగా,విద్య, ఉద్యోగ,ఉపాధిరంగాలలో అత్యంత వెనుకబాటుకు లోనైన సగరులను బిసిడి నుంచి ఏలోకి మార్చి న్యాయం చేయాలని మహబూబ్ నగర్ జిల్లా సగర సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లా సగర సంఘం అధ్యక్షుడు ప్రనిల్ చందర్ సగర ఆధ్వర్యంలో వందలాదిమంది సగరులు నిరసన దీక్షకు దిగారు. సగరులను బీసీడీ నుంచి ఏ లోకి మార్చాలని, సగర ఫెడరేషన్‌ను కార్పొరేషన్‌గా మార్చిపాలకమండలి ఏర్పాటుతో పాటు నిధులను కేటాయించాలని, 59 జీవోను సవరణ చేసి కూలీలుగా కొనసాగుతున్న సగరులు కాంట్రాక్టర్లుగా ఆర్థికంగా ఎదగడానికి రిజర్వేషన్‌సంఖ్య పెంచుతూ ప్రభుత్వం జీవో విడుదల చేయాలని, 95 శాతం సగరులు నిర్మాణరంగా కార్మికులుగా ఉండటంతో ఆరోగ్య భద్రతకార్డుతో పాటు 50సంవత్సరాల వయసు పైబడిన సగరులకు పెన్షన్ పథకం అమలు చేయాలని, లోక కళ్యాణార్థం ఒంటి కాలుపై కఠోర దీక్ష చేసి గంగను దివి నుంచి భువికి తీసుకువచ్చిన చరిత్రకారుడు సగర భగీరథ మహర్షి విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని ట్యాంక్ బండ్పై ప్రతిష్టించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన దీక్ష అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సగర సంఘం జిల్లా అధ్యక్షులు ప్రణీల్ చందర్ సగర మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా నిర్మాణరంగ కార్మికులుగా ఆర్థికంగా చతికిల బడి అత్యంత దయనీయ స్థితిలో సగరులు జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జారీ చేసిన 166 జీవో ను వెంటనే పునరుద్ధరించాలని, లేదా మరో జీఓ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సగరుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర సగర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రణీల్ చందర్, బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదల శ్రీనివాస్ సగర,రాష్ట్ర ఉపాధ్యక్షులు బుడ్డన్న సగర, జాతీయ సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఉదయ సగర,మాజీ సర్పంచ్ నిర్మలా,మహిళ అధ్యక్షురాలు పద్మావతి,రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యకులు పల్లె చందు,మండల అధ్యక్షులు సత్యం సగర,మధు సగర,నరేందర్ సగర, బాలకృష్ణ,సంతోష్, గోపీనాథ్, శేఖర్, ప్రసాద్,రాములు, శివశంకర్, కృష్ణ, చందు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణకు సన్మానం

ఉప్పునుంతల, నవంబరు 16 ప్రభాతవార్త : టిపిసిసి ఉపాధ్యక్షులు, సీనియర్ అధికార ప్రతినిధి, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ పలు సంక్షేమ పథకాలను ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా హాజరు కావడంతో మండలంలోని పెనిమిళ్ళ గ్రామ సర్పంచ్ మెడ సాని శ్రీలత విజేందర్ రెడ్డి ఎమ్మెల్యేను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ గ్రామాన్ని మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే తమ గ్రామంలో పలు పథకాలను ప్రారంభించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ను సన్మానించిన వారిలో గ్రామ సర్పంచ్ మెడ సాని శ్రీలత విజేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కేతావత్ జైపాల్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు జక్కా చంద్రశేఖర్ రెడ్డి, మెడ సాని విజేందర్ రెడ్డి, సాయి నాథ్ యాదవ్, మాజీ సర్పంచ్ వీరయ్య, మాజీ ఎంపిటిసి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫాం ఫండ్ పనులు ప్రారంభం

ఉప్పునుంతల,నవంబరు16 ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు వ్యవసాయ భూమిలో సోమవారం ఫాం ఫండ్ నిర్మాణ పనులకు సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులు భూమి పూజ చేశారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా వివిజిరామ్‌జి ఉపాధి హామీ పథకంకింద ఇంటింటికి ఇంకుడు గుంతలు,ఊటకుంట, పొలంలో ఫాం ఫండ్ నిర్మించుకోవాలని ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు, ఉప సర్పంచ్ అంతటి శైలజ వెంకటయ్యగౌడు, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఉప్పునుంతల, నవంబరు 16 ప్రభాతవార్త : మండలంలోని దాసర్లపల్లి గ్రామ శివారులో ప్రవహిస్తున్న దుందుభి వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను గుర్తించి తనిఖీ చేశారు. సోమవారం ఉదయం పోలీస్‌స్టేషన్ బ్లూ కోల్ట్స్ సిబ్బంది గస్తీ విధులు నిర

మాగనూరు మండలానికి 307 ఆసరా పెన్షన్లు

మాగనూరు,నవంబరు 16 ప్రభాతవార్త :మాగనూరు మండలానికి 307 ఆసరా పెన్షన్లు ప్రొసిడింగ్ల పత్రాల పంపిణీ సోమవారం తెలంగాణ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని మాగనూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాంరెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నిరుపేద కుటుంబాల ఒంటరి మహిళ, వృద్ధులు, వికలాంగుల, సంక్షేమం కోసం కట్టుబడి ఉందని శివరాం రెడ్డి అన్నారు . మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి నియోజకవర్గం అభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయలు మంజూరు చేయించిన పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. గత పాలకుల నిరక్ష్య వల్ల చాలామంది ఆసరా పెన్షన్లకు నోచుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడు, వాకిటి శ్రీనివాసులు, సర్పంచ్ రవీందర్, మక్తల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ లింగం, రాఘవరెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పత్రాలు అందజేసిన మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్, నవంబరు 16 ప్రభాతవార్త: మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని పదహారవ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన పెన్షన్లలో భాగంగా పదహారు మందికి వివిధ పెన్షన్లు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి, వాకిటి లలితమ్మ దంపతుల చేతుల మీదుగా పెన్షన్ పత్రాలను అందజేశామని స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కురి పావని తెలిపారు. ద్వారక ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో భాగంగా పెన్షన్ పత్రాలను అందజేయగా, మంత్రిగారి నివాసంలో వారిని ప్రత్యేకంగా కలుసుకొని పెన్షన్ అందుకున్న వారు ధన్యవాదాలు తెలిపారు.సుమారు దశాబ్ద కాలంగా పెన్షన్ల కోసం ఎదురుచూశామని, కాంగ్రెస్ ప్రభుత్వంలో తమకు పెన్షన్లు అందడం తమకు ఆనందంగా ఉందని లబ్ధిదారులు తెలిపారు.కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు వల్లంపల్లి లక్ష్మ ణ్, మక్తల్ మాజీ ఉపసర్పంచ్ కట్ట సురేష్ కుమార్ గుప్తా, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు అలుకూరి రవికుమార్, కల్లూరి గోవర్ధన్, వార్డ్ ఆఫీసర్ విష్ణప్ప, వినయ్ కుమార్, స్థానిక నాయకులు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గున్ముక్కలో ధ్వజస్తంభం, గోపుర కలశ ప్రతిష్ఠాపన

ధన్వాడ, నవంబరు 16 ప్రభాతవార్త : మండలలోని గున్ముక్క గ్రామంలో కొలువైన శ్రీ శ్రీ శ్రీ స్వయంభూ కడపరాయ స్వామి దేవస్థానంలో సోమవారం ధ్వజస్తంభం, శివాలయ గోపుర కలశ ప్రతిష్ఠాపన వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఆలయ అభివృద్ధిలో భాగంగా ధ్వజస్తంభాన్ని మరికల్ మండలం పుట్టగడ్డ అప్పంపల్లి గ్రామానికి చెందిన సంజన్నగోళ్ల కృష్ణారెడ్డి దానం చేయగా, శివాలయ గోపుర కలశాన్ని బాలయ్యల దామోదర్ రెడ్డి సమకూర్చారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రతిష్ఠాపన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబాలకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డి.జానకి

మహబూబ్‌నగర్,నవంబరు 16 ప్రభాతవార్త: ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా వివరాలు తెలియజేస్తూ, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని మహబూబ్ నగర్ ఎస్పీ జానకి ఆదేశించారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.జానకి ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, వాస్తవాలను పరిశీలించి, చట్టప్రకారం బాధితులకు న్యాయం జరిగేలా మాడాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం కలిగించేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత పాటించడం తమ ప్రాధాన్యత అని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు.

జిల్లా గనులు, భూగర్భ శాఖ సహాయ సంచాలకులుగా ఆర్.రవీందర్ బాధ్యతల స్వీకరణ

మహబూబ్‌నగర్, నవంబరు 16, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా గనులు, భూగర్భ శాఖ సహాయ సంచాలకులుగా ఆర్. రవీందర్ శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు మొక్కను అందజేశారు. అదిలాబాద్‌లో పని చేస్తున్న ఆయన ను డిప్యూటెషన్‌పై మహబూబ్ నగర్ గనులు,భూగర్భశాఖ సహాయ సంచాలకులు(పూర్తి అదనపు బాధ్యతలు)గా నియమిస్తూ గనులు, భూగర్భ శాఖ సంచాలకులు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో గనులు, భూగర్భ శాఖ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, శాఖాపరమైన అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా శాఖ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలి

17న సామూహిక సెలవు.. పంచాయతీ కార్యదర్శుల సంఘం

నాగర్‌కర్నూల్,నవంబరు16 ప్రభాతవార్త:సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఎంపీడీవో చెన్నమ్మ కి సామూహిక సెలవు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు సంఘం నాయకులు మాట్లాడుతూ 30 సంవత్సరాలు ప్రభుత్వానికి సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ అయినతర్వాత పెన్షన్ లేకపోతే ఆ పరిస్థితులు చాలా దారుణంగా ఉంటాయని అన్నారు. ఎంపీలు ఎమ్మెల్యేలకు ఐదు సంవత్సరాలు పని చేస్తే జీవితకాలం పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వాలు జీవితకాలం పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం పెన్షన్ లేకుండా చేయడం సరైంది కాదని అన్నారు.నేడు పనిచేస్తున్న ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత జీవితం గడపడం చాలా కష్టంగా మారుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయా లని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది జోత్స్నా, వంశీ, మాలతి, పంచాయతీ కార్యదర్శులు బాలరాజ్, మద్దిలేటి, వినయ్, పోల భాస్కర్, అన్వేష్, వీరాచారి, శ్రీనివాసులు, నవీన్, ప్రశాంత్, సంధ్య, స్వప్నప్రియ, కళ్యాణి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ మళ్ళీ రావాలి.. నువ్వే కావాలి..

మక్తల్‌లో మళ్ళీ చిట్టెం రామన్న గెలవాలి

రుద్రసముద్రం రామలింగం మౌనయాత్ర ప్రారంభం

మక్తల్, నవంబరు 16 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, మక్తల్‌లో మళ్ళీ చిట్టెం రామన్న గెలవాలని కోరుతూ తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు రుద్రసముద్రం రామలింగం మౌనయాత్ర ప్రారంభించారు. మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గౌరవ పెద్దలు చిట్టెం రామ్మోహన్ రెడ్డి దీవెనతో ఆయన నివాసం నుంచి ఈ యాత్ర ప్రారంభమైంది. ఈ యాత్రలో పదహారు నియోజకవర్గాలు, ఆరు వందల కిలోమీటర్లు ప్రయాణించి అంచె దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే తప్ప పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి, తెలంగాణ అభివృద్ధి చెందదని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతులు, అవ్వలు, తాతలు, ఆడపిల్లలు, సంక్షేమ రంగం బాగుపడాలంటే మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని పిలుపునిచ్చారు.గత డెబ్భై ఏళ్లలో ఎవరి నుంచి కానిది తెలంగాణ రాష్ట్రం తేవడంలో కేసీఆర్ కృషి, పట్టుదల, నిబద్ధత, నాలుగున్నర కోట్ల ప్రజల అభిమానంతో తెలంగాణ సాధించిన గొప్ప దార్శనిక నిర్మాత, తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాల పరిపాలన కాలంలో విద్య, వైద్యం, సాగునీరు, ఉపాధి అనేక రంగాలలో దేశంలోనే తెలంగాణను అగ్ర భాగాన నిలిపిన అనుభవజ్ఞులు కేసీఆర్ అని తెలిపారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో కరువు కోరల్లో రాష్ట్ర రైతాంగం మొత్తం అల్లాడిపోతుంటే నాలుగున్నర కోట్ల ప్రజల సంక్షేమం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు. మూడేళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ఏమిటని అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు వచ్చిందని మాట్లాడుతున్న ముఖ్యమంత్రి ఎందుకు రైతులకు నీళ్లు, కరెంటు, రైతు భరోసా ఇవ్వడం లేదని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మైపాల్ రెడ్డి, నరసింహ గౌడ్, చిన్న హనుమంతు, జట్ల శంకర్, టేకులపల్లి సర్పంచ్ శ్రవణ్ కుమార్, శివారెడ్డి, మైమూద్, అంబ్రోస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 91 ఫిర్యాదుల స్వీకరణ

సత్వర పరిష్కారానికి ఆదేశించిన అదనపు కలెక్టర్ హరిప్రియ

మహబూబ్‌నగర్,నవంబరు 16,ప్రభాతవార్త : ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సత్వరమే పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, నీటిపారుదల, వ్యవసాయం, విద్యుత్, వైద్యం తదితర శాఖలకు సంబంధించి మొత్తం 91 వినతులు వచ్చాయి.ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ హరిప్రియ

క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి

తీసుకువచ్చేందుకు చర్యలు వేగవంతం చేయాలి

చిన్నచిన్న మరమ్మతులు,అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి,నవంబరు16 ప్రభాతవార్త :నాగర్ కర్నూల్ మెడికల్ కళాశాల ఆవరణలో నూతనంగా నిర్మించి ప్రారంభించిన క్రిటికల్ కేర్ హాస్పిటల్ భవనాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్‌పాటీల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి భవనాన్ని పరిశీలించి, జిల్లా ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వీలుగా అవసరమైన అన్ని సదుపాయాలను త్వరితగతిన సమకూర్చి, ఆసుపత్రిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి భవనంలోని వివిధ విభాగాల గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో చేపట్టాల్సిన చిన్నచిన్న మరమ్మతు పనులు, రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, భవన వినియోగానికి సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవనం నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో మిగిలి ఉన్న పనులను గుర్తించి, వాటిని వెంటనే పూర్తి చేయాలని సూచించారు. క్రిటికల్ కేర్ ఆసుపత్రికి వచ్చే రోగులు, అంబులెన్సులు, వైద్య సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభంగా చేరుకునేందుకు అప్రోచ్ రోడ్డు ఎంతో కీలకమని కలెక్టర్ తెలిపారు. అందువల్ల అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని టీఎస్ఎంఐడీసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి భవనంలో గుర్తించిన చిన్నచిన్న మరమ్మతులను కూడా తక్షణమే చేపట్టి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ప్రమాదాలు, తీవ్రమైన అనారోగ్య సమస్యలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అత్యవసర వైద్యం కోసం జిల్లా ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గేలా స్థానికంగానే మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.ఆసుపత్రి భవనాన్ని నిర్మించడంతో పాటు ప్రజలకు ఉపయోగపడేలా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించి, పూర్తిస్థాయిలో సేవలు అందించేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా టీఎస్ఎంఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు, వైద్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పెండింగ్ పనులన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసి ఆసుపత్రిని త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. సుప్రియ, డా.రోహిత్, టీఎస్ఎంఐడీసీ డీఈ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సగరులను బిసిడి నుంచి బీసీఏకు చేర్చాలి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 16 ప్రభాతవార్త : సగరులను బిసిడి నుంచి బీసీఏలోకి చేర్చాలని జిల్లా కలెక్టరేట్ ప్రధాన గేటు ముందు సగర సంగం ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దాలుగా శారీరక శ్రమను మాత్రమే నమ్ముకొని, నాగరిక సమాజానికి జలాశయాలను, బావులను, చెరువు కట్టలను, భవన పునాదులను నిర్మించి అందించిన అత్యంత నిస్సహాయ శ్రామిక జాతి సగర జాతి అని అన్నారు. రాష్ట్రంలో సుమారు నాలుగు లక్షల పైగా ఉన్నటువంటి మా సమాజం ప్రస్తుతం తీవ్రమైన సంక్షోభాన్ని, ఆర్థిక వెనుకబాటును ఎదుర్కొంటుంది. 1970 వ సంవత్సరంలో అనంతరామన్ కమిషన్ నాటి సమగ్ర విశ్లేషణ లోపించడం వల్ల సగరులను బీసీడీలో చేర్చడం జరిగింది. అయితే నేటి వాస్తవ పరిస్థితుల్లో బీసీడీలో ఉన్న భూస్వామ్య, విద్యావంతులైన, వ్యాపార, రాజకీయ ఆధిపత్యం కలిగిన కులాలతో మా శ్రామిక సగరబిడ్డలు ఏమాత్రం పోటీ పడలేక విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వెనుకబాటుకు గురవుతున్నారు. ఈ చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దడానికి రాజ్యాంగంలోని 14,15 (4), 16(4) 38, 46 అధికరణ స్ఫూర్తితో

సగర సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు

సగర కులాన్ని బీసీ డీ నుంచి తొలగించి బీసీ ఏ గ్రూపులోకి మార్చుటకు ప్రభుత్వానికి సానుకూల నివేదిక పంపాలని కోరుచున్నాము. సగర సమాజం చారిత్రక, పౌరాణిక నేపథ్యం కలిగిన ఘనమైన జాతి, పవిత్ర గంగానదిని భూమికి రప్పించిన శ్రమజీవుల చక్రవర్తి శ్రీ భగీరథ మహారాజు వంశీయులు గా మేము గర్విస్తున్నాం. ఇలాంటి సందర్భంలో బావులు తవ్వడం, కాలువలు నిర్మించడం, మట్టి పనులు చేయడం, ఉప్పు తయారు చేయడం మా కులవృత్తిని నమ్ముకొని ఇన్నాళ్లు జీవనాన్ని కొనసాగిస్తున్నాం. ఇలాంటి సందర్భంలో ప్రస్తుతము ఉన్నటువంటి ప్రభుత్వం మా యొక్క జీవన విధానాన్ని గుర్తించి బిసి ఏలూరు చేర్చాలని మేము ప్రభుత్వాన్ని కోరుచున్నాము. కార్యక్రమంలో సగర సంగం జిల్లా గౌరవ అధ్యక్షుడు అల్లం రాములు, రాష్ట్ర అధ్యక్షురాలు విజయలక్ష్మి, పట్టణ అధ్యక్షుడు కొమ్ములబాలయ్య, తాలూకా అధ్యక్షుడు చిలుక పర్వతాలు, జిల్లా కన్వీనర్ మొల్ల తిరుపతయ్య, కొమ్ముల శ్రీనివాసులు, కె. వెంకటయ్య, జి. తిరుపతయ్య, సగర సంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయకపోతే సమ్మెకు సిద్ధమవుతాం

డిసెంబర్ 15నుంచి సమ్మెలో పాల్గొంటామన్న ఆశాలు

నారాయణ పేట రూరల్, నవంబరు 16 ప్రభాతవార్త: పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేయకుంటే డిసెంబర్ 15 నుంచి నిర్వాదిక సమ్మెలో పాల్గొంటామని సీపీఎం జిల్లా కార్యదర్శి జీ వెంకట్రామిరెడ్డి , సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమణి,జిల్లా కార్యదర్శి అనురాధ డిమాండ్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్న ఆశా కార్యకర్తల ఒక్క సమస్య కూడా పరిష్కారం కావట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా కట్టడిలో ఆశా కార్యకర్తలు తమ ప్రాణాలు తెగించి ప్రజల ప్రాణాలు కాపాడినారని ఈ విషయం ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందని , ఆశాలు గ్లోబల్ లీడర్స్ అంటూ అవార్డు ఇచ్చిందని తెలిపారు. కానీ మనల్ని ఏలుతున్న పాలకులు ప్రభుత్వాలు ఆశల శ్రమను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనము పెంచడం లేదని విమర్శించారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఎన్ని రోజులైనా సమ్మెలో ఉంటామని తెలిపారు .ఆశలకు 50 లక్షల రూపాయల హెల్త్ ఇన్సూ రెన్స్, 5 లక్షల పదవి విరమణ ప్రయోజనం ,50 వేల అంత్యక్రియల ఖర్చు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రం జిల్లా కలెక్టర్ లోని ఆర్డీవో రమేష్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జోషి, సిఐటియు జిల్లా నాయకులు నరహరి మాట్లాడారు .ఆశా యూనియన్ నాయకులు ఉమా, నిర్మల, భాగ్యమ్మ, దస్తమ్మ, శాంతమ్మ ,భాగ్యమ్మ, నీలమ్మ, అనురాధ, శశికళ, బాలమణి ,స్వాతి, రాధ ,నర్మద లక్షి మ్మ, తదితరుల తోపాటు 400 మంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అప్పుల భారం ఉన్నా.. సంక్షేమ పథకాలు ఆగవు

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా..

రైతులకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, నవంబరు 16, ప్రభాతవార్త : రాష్ట్రంపై గత పాలకులు భారీగా అప్పుల భారం మోపినప్పటికీ పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెనుకడుగు వేయడం లేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి నియోజకవర్గంలో ప్రతినెలా సుమారు రూ.11 కోట్ల పింఛన్ నగదును పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన చేయూత పింఛన్లు, డిజిటల్ రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రజాప్రయోజన పథకాలను కొనసాగిస్తూనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. గత పాలకులు ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు. గత ప్రభుత్వ అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే ఆరు గ్యారంటీలను అమలు చేయడం ప్రజా ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అర్హులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా, పంట రుణమాఫీ, చేయూత పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు వైద్యసేవలు అందిస్తున్నట్లు వివరించారు.ఈ నెల 19 నుంచి ప్రారంభం కానున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించనున్నట్లు తెలిపారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఈ పథకం అండగా నిలుస్తుందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇది ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు.వనపర్తి నియోజకవర్గంలో ఇప్పటికే 5,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, అర్హులైన నిరుపేదలకు సొంత ఇళ్లు కల్పించి గుడిసెలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మేఘారెడ్డి అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు, వ్యాపార అవకాశాలు కల్పించడంతో పాటు ఆర్టీసీ బస్సుల నిర్వహణ, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ వంటి రంగాల్లో అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ఈ నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. నీటిని, విద్యుత్‌ను వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు. కరువు పరిస్థితులు ఎదురైనా రైతులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు రాజకీయ విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలని హితవు పలికారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి, ఎస్ఎల్ఎన్ రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కదిరె రాములు, పీసీసీ సభ్యుడు శంకర్ ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సగరులను బీసీఏలో చేర్చాలి

జీవో 59 సవరించి కాంట్రాక్టు పనుల్లో రిజర్వేషన్లు పెంచాలి

వనపర్తి,నవంబరు 16 ప్రభాతవార్త : సగరులను బీసీడీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని సగరసంఘం జిల్లాఅధ్యక్షుడు మోడల తిరుపతయ్య సాగర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం వనపర్తి జిల్లాకలెక్టరేట్ ఎదుట సగరసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి,బీసీ సంక్షేమశాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తిరుపతయ్య సాగర్ మాట్లాడుతూ సగరులు విద్యా, ఉపాధి, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో తీవ్ర వెనుకబాటుకు గురవుతున్నారని తెలిపారు. సగరులు సంప్రదాయ కులవృత్తిపై ఆధారపడి, నిర్మాణ పనులు ఎక్కడ లభిస్తే అక్కడికి వెళ్లి దినసరి కూలీలుగా జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు.సగరుల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై సమగ్ర అధ్యయనం నిర్వహించి బీసీఏలో చేర్చేలా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని సగరులను గుర్తించి ఆరోగ్య భద్రత కార్డులు అందించడంతో పాటు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గొబ్బూరి చంద్రయుడు,కోశాధికారి గుంటిసత్యంసాగర్,రాష్ట్రఉపాధ్యక్షుడు చిలుకా సత్యంసాగర్,రాష్ట్ర కోశాధికారి చీర్ల విష్ణు, గోల్డెన్ సిటీ ఆర్.కె.

గత పదేళ్లలో ఏం అభివృద్ధి చేశారు?

(మొదటి పేజీ తరువాయి)

భూదందాలకు పాల్పడినవారే తనపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల కోసం ఎంతవరకైనా పోరాడతానని తేల్చిచెప్పారు. అనంతరం నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అంతకుముందు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతిఅల్వాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీగౌస్, ప్రజాప్రతినిధులు, సర్పంచులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రత్యేక అధికారి విష్ణునందన్, ఎంపీడీవో లక్ష్మణ్ రాథోడ్, తహసీల్దార్ రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఆసరా పింఛన్లు

(మొదటి పేజీ తరువాయి)

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు వేములకృష్ణయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి బుద్దారం సుధాకర్‌రెడ్డి,కార్యదర్శి జె.వెంకటయ్య, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, మహిళా అధ్యక్షురాలు నవనీత,కార్యనిర్వహక అధ్యక్షులు చెన్నయ్య, ఉపాధ్యక్షులు జి.నర్సింహులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, మైత్రి యాదయ్య, రమేష్ యాదవ్ మండలంలోని 35 గ్రామాల సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్, వైస్ చైర్మన్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, గ్రామ కార్యదర్శులు, కార్యకర్తలు, పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇద్దరు డీలర్లు.. ఒకరి పెత్తనం!

(మొదటి పేజీ తరువాయి)

అయితే సరైన వివరణ లేకపోవడంతో అధికారులు భారతమ్మ రేషన్ షాపును సీజ్ చేసి, ఈపాస్ యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. షాపులో సుమారు 320బియ్యం బస్తాలు ఉన్నట్లు గుర్తించారు. ఈపాస్ యంత్రంలోని వివరాలు, రికార్డులు, భౌతిక నిల్వలను అధికారులు సరిపోల్చి పరిశీలించనున్నారు. రెండు షాపుల్లోనూ స్టాక్‌బోర్డుపై నిల్వలవివరాలు నమోదు చేయక పోవడంపై డీలర్లను ప్రశ్నించారు. ఇద్దరు డీలర్లు ఉండగా ఒకే వ్యక్తి రెండు షాపులను నిర్వహించడంపై గ్రామస్తులుఅనుమానాలువ్యక్తంచేస్తున్నారు.ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, గతంలో జరిగిన రేషన్ పంపిణీ లావాదేవీలు, స్టాక్ రికార్డులనుపరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

నెలకు రూ.11 కోట్ల పింఛన్లు

(మొదటి పేజీ తరువాయి)

పథకాలకు రూ.11వేల కోట్లు తీసుకొచ్చినట్లు వెల్లడించారు. వర్షా భావ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు నీటినివిద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని సూచించారు.శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం కొత్తగా చేయూత పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందన్నారు.పదేళ్లుగా కొత్తపింఛన్లు, రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు ప్రస్తుతం లబ్ధి చేకూరుతోందని పేర్కొన్నారు. రెండో విడతలో వృద్ధులకు కూడా పింఛన్లు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నెల 19నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో ఆ కుటుంబానికి రూ.5 లక్షల బీమా పరిహారం అందించి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ఉద్దేశమన్నారు. ఈ పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు.అనంతరం కొత్త పింఛన్ల మంజూరు పత్రాలతో పాటు స్మార్ట్ రేషన్ కార్డులు, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్‌చైర్‌పర్సన్ మాధవి, వైస్‌చైర్మన్ మధుసూదన్‌గౌడ్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నట్లుమంత్రివెల్లడించారు.ఇందుకోసం ప్రతినెలా సుమారు రూ.95.11 లక్షల నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ కానున్నాయనితెలిపారు. వితంతువులు, దివ్యాంగులు,చేనేత కార్మికులు,గీత కార్మికులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు, డయాలసిస్ రోగులకు ప్రభుత్వంపెన్షన్లు అందిస్తోందన్నారు. ఇంకా అర్హత ఉన్నప్పటికీ పెన్షన్లు అందని వారిని గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరో 200 పెన్షన్ దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని,వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించాలనిఅధికారులకు సూచించారు.ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులకారణంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.రాబోయే వేసవిలో నీటికొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు ,రైతులు ఇప్పటి నుంచే జాగ్రత్తలుతీసుకోవాలని సూచించారు.

నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత: మక్తల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోఅభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రూ.34కోట్లతో ఆసుపత్రి నిర్మాణ పనులు చేపడుతున్నామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. జిల్లాలో ప్రతి నెల 17వేల మందికి పైగా లబ్ధిదారులకు వివిధ రకాల సామాజిక భద్రతా పెన్షన్ల రూపంలో ప్రభుత్వం సుమారు రూ.18 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందజేస్తోందని జిల్లా కలెక్టర్ ప్రియాంక తెలిపారు. జిల్లాలో వృద్ధాప్య, మహిళా, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు వివిధ రకాల పెన్షన్ల ద్వారా ప్రతి నెలా రూ.18 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు.అదేవిధంగా కొత్త పెన్షన్ల కోసం జిల్లావ్యాప్తంగా సుమారు 12 వేల దరఖాస్తులు అందగా, తొలి విడతలో 7,500దరఖాస్తులకు పెన్షన్లు మంజూరు చేసి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వెంకట్‌రాములు,మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ మానస,మున్సిపల్‌కమిషనర్‌రాజయ్య,అన్ని మండలాలఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళా సంఘాలసభ్యులు, వివిధమండలాలనుంచి వచ్చిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

అక్రమాలకు తావివ్వొద్దు.. నిస్పక్షపాతంగా విధులు నిర్వహించాలి

నవాబుపేట, నవంబరు 16, ప్రభాతవార్త : నవాబుపేట మండల కేంద్రానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏపీఎం శ్రీనివాస్ ఐకేపీ అధికారులు, సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులతో సోమవారం ఐకేపీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల నిర్వహణలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించినా, అక్రమాలకు పాల్పడినా లేదా వాటికి సహకరించినా సంబంధిత వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళా సంఘాల అభివృద్ధి, సంఘాల ఆర్థిక లావాదేవీలు, పొదుపు కార్యక్రమాలు, రుణాల పంపిణీ తదితర అంశాల్లో పూర్తి పారదర్శకత పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు తమ అనుభవాలను, సమస్యలను, పలు సూచనలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మహిళా సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని కోరారు.సమావేశంలోమండల మహిళా సమాఖ్య ప్రతినిధులు,ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి అధికారులు డిపిఎం రామ్మూర్తి, ఏటీఎం శ్రీనివాస్, మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు అనిత, సెక్రటరీ, బి.జ్యోతి, కోశాధికారి ఎల్.జ్యోతి, పలు గ్రామాల అధ్యక్షురాళ్లు మహిళా సంఘాల సభ్యురాలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మేఘన ఎంపిక

వనపర్తి, నవంబరు 16, ప్రభాతవార్త : అండర్ 14 బాలికల వాలీబాల్ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై ప్రతిభ చాటిన పెద్దగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి. మేఘనను డీసీసీ అధ్యక్షుడు, శాట్స్ చైర్మన్ శివసేన రెడ్డి అభినందించారు. సోమవారం తన నివాసంలో మేఘనను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు సంగారెడ్డిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మేఘన ఎంపిక కావడం పాఠశాలతో పాటు గ్రామానికి గర్వకారణమని శివసేన రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, పీడీ శేఖర్, బ్రహ్మచారి, శివకుమార్, బుచ్చిబాబు, రాములు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొని మేఘనకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

“ కురుమూర్తి వాసా గోవిందా..గోవిందా! ”

వైభవంగా ఉద్దాలోత్సవం

- పాలమూరు తిరుపతిలో పండుగ వాతావరణం
- ఉద్దాల ఉత్సవానికి వేలాదిగా భక్తజనం
- శిగసత్తుల పూనకాలు.. భక్తుల గోవిందా నామస్మరణలు
- దాసంగాలతో స్వామికి నైవేద్యాలు
- అడుగడుగునా పోలీసుల నిఘా
- స్వామి ఉద్దాలకు ఎమ్మెల్యే జిఎంఆర్ పూజలు



ఉద్దాలను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే జీఎంఆర్ , మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యే, తదితరులు

చిన్న చింతకుంట, నవంబరు 16 ప్రభాతవార్త: శ్రీకురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన ఉద్దాల మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. చిన్న వడ్డేమాన్‌లోని ఉద్దాల మండపం వద్ద స్వామివారి పాదుకలను చర్మకారులువారం రోజులపాటు నియమనిష్ఠలతో తయారుచేసిన స్వామి వారి ఉద్దాలను దర్శించుకునేందుకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా మల్లె ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారి పాదుకలను తాకి పునీతులయ్యారు. మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, హైకోర్టు న్యాయవాది మందడి సరోజ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వట్టెం రాజేశ్వరి రాము లు దర్శించుకున్నారు.

చాటకు ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రత్యేక పూజలు: పల్లమర్రి గ్రామంలో మేదరులు భక్తిశ్రద్ధలతో తయారుచేసిన చాటును సోమవారం ఉదయం ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అందమైన పూలతో అలంకరించిన ట్రాక్టర్‌లో స్వామి వారి పాదుకల నుంచే చాటును ఉంచి బ్యాండ్ మేళాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు కొనసాగింది. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఉద్దాల చాటును దర్శించుకున్నారు. అక్కడి నుంచి లాల్‌కోట, నెల్లికొండి పెద్దవడ్డేమాన్ గ్రామాలకు చెందిన గ్రామస్తులు స్వామివారి పాదుకల చాటును దర్శించుకుని పునీతులయ్యారు. చాట ఊరేగింపులో వందలాదిగా భక్తులు తరలివచ్చారు. చిన్న వడ్డేమాన్ లోని ఉద్దాల కర్మాగారానికి చాటును చేర్చారు.

ఉద్దాలకు ప్రత్యేక పూజలు: పల్లెమర్రి నుంచి చాట ఉద్దాల మండపానికి చేరుకోగానే అంతకుముందే అప్పం పల్లి నుంచి నెల్లి వంశీయులు ఉద్దాల కర్మాగారానికి చేరుకున్నారు. స్వామివారి ఉద్దాల మండపంకు స్థానిక ఎమ్మెల్యేజి.మధుసూదన్ రెడ్డి చేరుకుని మండపంలోని స్వామివారి పాదుకలకు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అనంతరం చర్మకారులుశ్రీ కురుమతి స్వామి లక్ష్మీదేవి అమ్మవార్ల పాదుకలను ఉద్దాల మండపం ముందు అరుగుపైకి చేర్చారు. అక్కడ చాటలో స్వామివారి పాదుకలను ఉంచి ముందుగా నెల్లి వంశీయులు తొలి పూజ చేశారు.అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ స్వామి వారి ఉద్దాలకు మంగళ హారతులతో ప్రత్యేక పూజలు చేశారు. వీరితోపాటు దేవస్థాన చైర్మన్ బత్తుల బాలరాజ్,ఈవో మదనేశ్వర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ వట్టెం స్వప్నశివకుమార్, సిద్ధార్థ రెడ్డి, అక్కడి నుంచి ఉద్దాల ఊరేగింపు కొనసాగింది స్వామి వారి పాదుకలను తాకేందుకు భక్తులు పోటీపడ్డారు. పోలీసులు స్వామివారి ఉద్దాల ఉంచిన చాటను భక్తుల పై తీసుకు వెళ్తూ ముందుకు సాగారు. తిరుమలాపూర్ గ్రామానికి చేరుకోగానే గ్రామస్తులు స్వామివారి ఉద్దాలకు ఘన స్వాగతం పలుకుతూ స్వామి వారి పాదుకలనుతాకి పులకరించిపోయారు. స్థానిక ఆంజనేయ స్వామిదేవాలయంలో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి స్వామి వార్ల పాదుకలను అందమైన పూలతో అలంకరించిన ట్రాక్టర్‌పై ఉంచి లక్షలాది భక్తుల గోవింద నామస్మరణ బ్యాండ్ మేళాలు బాణాసంచా పేలుళ్ల నడుమ జాతర ప్రాంగణంలోని ఉద్దాల గుండుకు చేర్చారు.అక్కడికి స్వామి వార్ల ఉద్దాలు రాగానే శిగసత్తుల పూనకాలతో ఆ ప్రాంత మంతా భక్తి భావంతో నిండిపోయింది. శిగ సత్తులను అదుపు చేయడంలో పోలీసులు ఇబ్బందులు పడ్డారు. ఉద్దాల గుండు నుంచి కొండ దిగువన జాతర మైదానానికి స్వామివారి ఉద్దాలు చేరుకోవడంతో మూడుమార్లు ప్రదక్షిణలు చేసిన అనంతరం ప్రముఖులు స్వామివారి ఉద్దాలకు ప్రత్యేక పూజలు చేశారు . అక్కడి నుంచి స్వామి వారి ఉద్దాలను కొండపై ఉన్న ఉద్దాల మండపానికి చేర్చి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ దళితులే పూజారులు.

దాసంగాలతో స్వామికి నైవేద్యాలు: శ్రీకురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన ఉద్దాల మహోత్సవ రోజున జిల్లా నలుమూలల నుంచే కాకుండా రాష్ట్ర నలుమూలలు ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు ఉదయం నుంచి కొండకు చేరుకున్నారు. కొండ దిగువన స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నాన ఆచరించి కొండ దిగువన నుంచి ప్రధాన మెట్ల మీదుగా భారీ క్యూలైన్లలలో వేచి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు స్వామి వారికి కొత్త మట్టి కుండలో పచ్చిపులుసుపరమాన్నంతో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. దాసంగాలతో నైవేద్యం సమర్పించి కోరిన కోరికలు తీర్చే కురుమూర్తి రాయా మా బాధలను తీర్చవయ్యా అంటూ స్వామివారిని వేడుకున్నారు. భక్తుల రాకతో జాతర మైదానం కిటకిటలాడాయి. యాత్రికుల కొనుగోళ్లతో దుకాణ సముదాయాలు రద్దీగా మారాయి.

గరుడ వాహనంపై కురుమతి స్వామి: శ్రీకురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారు గరుడ వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీదేవి భూదేవి సమేత కురుమతి స్వామి ఉత్సవవిగ్రహాలను వేద పండితులు అందమైన పూలతో అలంకరించిన పల్లకిలో వుంచి స్వామివారి సన్నిధి నుంచి చిన్నచింతకుంటకు చెందిన దాసులు పల్లకిని మోస్తూ అడుగడుగున గోవింద నామస్మరణతో స్వామి వారు మాడవీధుల్లో ఊరేగుతూ స్వామి వారి పల్లకిసేవ కోనేరు వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ బత్తుల బాలరాజ్, ఈవో మదనేశ్వర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.







ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్,నవంబరు 16,ప్రభాతవార్త: అర్హులైన పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఇతర నిరుపేద వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించి, వారు ఆత్మగౌరవంతో జీవించేలా సంక్షేమ పథకాలను అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో కొత్తగా 3,696 మందికి చేయూత పింఛన్లు మంజూరు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు.సోమవారం కొల్లాపూర్ పట్టణంలో రాజా గారి బంగ్లా సమీపంలో నిర్వహించిన కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్‌తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వడ్డీలేని రుణాలు అందిస్తోందని పేర్కొన్నారు.రేషన్ దుకాణాల్లోనేనాణ్యమైన సన్నబియ్యం అందుబాటులోకి రావడంతో పేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గడంతో పాటు ఎంతో మేలు జరుగుతోందని పేర్కొన్నారు. పింఛన్ల మంజూరు లో ఎలాంటి రాజకీయ వివక్షకు తావులేదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. సాంకేతిక కారణాలతో ప్రస్తుతం పింఛన్ మంజూరు కానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తదుపరి విడతల్లో అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. లబ్ధిదారులు ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ. ప్రభుత్వం అర్హులైన పేదలకు చేయూత పింఛన్లు మంజూరు చేయడం ద్వారా సామాజిక భద్రత కల్పిస్తోందన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి మంజూరు పత్రాలు అందజేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా క్షేత్రస్థాయిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు.కాగా, నియోజకవర్గ పరిధిలో కొత్తగా మంజూరైన పింఛన్లలోకొల్లాపూర్ మండలానికి 355,కొల్లాపూర్ మున్సిపాలిటీకి 318,పెద్దకొత్తపల్లి మండలానికి 838,కోడేరు మండలానికి 481,పెంట్లవెల్లి మండలానికి 302, ఏదుల మండలంలోని ఆరు గ్రామ పంచాయతీలకు 108 పింఛన్ల మంజూరు పత్రాలను ఈ కార్యక్రమంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి జ్యోతి, పీడీ డీఆర్‌డీఏ చిన్న ఓబులేసు,కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, పీడీ హౌసింగ్ గోపాల్ నాయక్, వైస్ చైర్మన్ రహీం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వసుపుల నరసింహ,ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలు అందజేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

పై ఓవర్, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

బాలానగర్, నవంబరు 16 ప్రభాతవార్త: బాలానగర్ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై పై ఓవర్ నిర్మాణం, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సోమవారం అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు కొనసాగుతున్న సమయంలో ప్రజా రవాణాకు అంతరాయం కలగకుండా, వాహనదారులు, ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వంతెన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి డిసెంబర్ మొదటి వారం నుంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని కాంట్రాక్టర్ అదనపు కలెక్టర్‌కు హామీఇచ్చారు. ప్రజలకు మెరుగైనరవాణా సౌకర్యాలు కల్పించేలా పనుల్లో జాప్యం లేకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం బాలానగర్‌లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను మధుసూదన్ నాయక్‌ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మాట్లాడి వారి చదువులు, విద్యా ప్రగతి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.తనిఖీ సమయంలో పలువురు ఉపాధ్యాయులు ఎటువంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైనట్లు గుర్తించారు. దీనిపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విధులకు అనధికారికంగా గైర్హాజరైన సంబంధిత ఉపాధ్యాయులకు మెమోలు జారీ చేసి, వారి నుంచి వివరణలు కోరాలని సంబంధిత ఆర్‌సీఓ ను ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని ఆయన సూచించారు.

ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. సర్పంచులు,కౌన్సిలర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు సంబంధిత అధికారులకు ఈ పథకం విజయవంతం కావడానికి సహకరించేలా అవగాహన కలిగించాలన్నారు.దరఖాస్తుపై అర్హుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని అవస రమైన ఆధార్, రేషన్ కార్డులను తన వెంట ప్రజలు తీసుకొచ్చేలా ముందుగానే సూచించాలన్నారు. రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలి. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసినందున జిల్లాలోని రిజర్వాయర్ల లో ఉన్న కొద్దిపాటి జలాలను వచ్చే వర్షాకాలం వరకు కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. విబి జీరాంజీ పనులను పెద్ద ఎత్తున కల్పించాలి. కరువు పరిస్థితుల్లో రైతుకూలీలకు పెద్ద ఎత్తున విబిజీరాంజీ పనులను కల్పించాలని ,ఎవరూ కూడా వలస పోయే పరిస్థితి రాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.జలసిరి కార్యక్రమాల్లో భాగంగా పంట కుంటలు, ఇంకుడు గుంతలు వంటి జలసంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.విబిజిరాంజీలోప్రతి గ్రామపంచాయతీలో రూ.1.0 కోటి విలువైన పనులను చేసుకునేందుకు అవకాశం ఉన్నందున సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.చేయూత పెన్షన్లకు అర్హత సాధించిన వారం దరికీ మంజూరుపత్రాల అందజేత ప్రక్రియనువేగవంతం చేయాలని ఆదేశించారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు ఉండేలా సంబంధిత అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం తీసుకోవచ్చున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి డిగ్రీ ఉత్తీర్ణులై మూడేళ్లు పూర్తయిన వారందరికీ ఓటు హక్కు కల్పిస్తున్నం దున సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఆన్లైన్లో నమోదు చేసుకున్న వారందరూ తమ డిగ్రీ మెమో,ఓటరు గుర్తింపు కార్డు జిరాక్స్ పత్రాలను సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో ఆన్లైన్‌లో చేసిన దరఖాస్తుకు జతచేసి అధికారులకు సమర్పించాల్సి ఉన్నందున పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.26వ తేదీ నుంచి ఇంకా దరఖాస్తు చేసుకోని అర్హులైన గ్రాడ్యుయేట్స్ ఓటుహక్కు పొందేందుకు అప్లై చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పిస్తు న్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌నర్సింగరావు, పలుశాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

పెబ్బేరు, నవంబరు 16 ప్రభాతవార్త : పెబ్బేరు పట్టణ కేంద్రంలో నీ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన పింఛన్ల పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం ఎమ్మెల్యే మెగా రెడ్డి. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి కలెక్టర్ పాల్గొన్ని..కొత్తగా మంజ